బీఆర్ఎస్సే రాష్ట్రానికి శ్రీరామ రక్ష

కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

- **ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి**
- **బీఆర్ఎస్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే కంచర్ల, తిప్పన**

నల్లగొండ, ఏప్రిల్ 30 : రాష్ట్రానికి బీఆర్ఎస్, కేసీఆరే శ్రీరామ రక్ష అని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త తిప్పన విజయ సింహా రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 12,13,14,15,16,17,22,23,24,25, 26,27,28,29 వార్డుల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు నెలల్లోనే ప్రజల్లో ప్రభుత్వం వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కేసీఆర్ అధికారం నుంచి దూరమైన ఈ నాలుగు నెలల్లో కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలకు స్పష్టంగా ఉన్నదన్నారు. ఈ సమయంలో కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది..ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది అనే కోణంలో ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటి వరకు అమలు చేయకుండా కొత్తగా రైతు రుణ మాఫీ పేరుతో రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రైతు బంధధు ఇవ్వని ప్రభుత్వం రుణ మాఫీ ఎలా చేస్తుందని ప్రశ్నించారు. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైది రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్ రావు, జమాల్ ఖాద్రీ, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షుడు అన్వర్ పాషా, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, బిపంగి యాదయ్య, దొడ్డి రమేశ్, వెంకన్న, ఏజాజ్ ఉన్నారు.

'బీఆర్ఎస్ సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి'

శాలిగౌరారంలో మాట్లాడుతున్న వెంకన్నగౌడ్

శాలిగౌరారం, ఏప్రిల్ 30 : మండలంలోని మాధారం కలాన్ గ్రామ ఎంఎం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నందున బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో చాడ హతీశ్‌రెడ్డి, మామిడి సర్వయ్య, కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, తాళ్లూరి మురళి, దుబ్బ వెంకన్న, బోడ నర్సయ్య, మామిడి రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.

హాలియా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు రవికుమార్‌కు డాక్టరేట్

డాక్టరేట్ అందజేస్తున్న ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి

రామగిరి, ఏప్రిల్ 30 : హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న పరంగి రవికుమార్‌కు ఎంజీయూ డాక్టరేట్ అందజేసింది. కెమిస్ట్రీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ దోమల రమేశ్ పర్యవేక్షణలో 'సింథసిస్, బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ 1,3,4 –ఆక్సాడయాజోల్–2–ఎమీన్ ఆఫ్ 1, 8 –నాఫ్తరిడీన్, నాఫ్తలీన్ అండ్ బెంజోన్ డెరివేటివ్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు ఎంజీయూ వీసీ సీహెచ్.గోపాల్ రెడ్డి మంగళవారం డాక్టరేట్‌ను అందజేశారు. రవికుమార్‌కు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, గైడ్ డాక్టర్ దోమల రమేశ్ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యవసాయ కూలీ మృతి

బిచ్చు(ఫైల్)

పెద్దవూర, ఏప్రిల్ 30 : పెద్దవూర మండలం ఊర బావి తండాలో వ్యవసాయ కూలీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పూల్యాతం డాకు చెందిన ధనవత్ బిచ్చు (62) ఊరబావి తండాకు చెందిన ఆంగోతు స్వామి వద్ద జీతం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఏప్రిల్ 29న సాయంత్రం స్వామి ఇంటి వద్ద నుంచి వెళ్లి తండా శివారులోని వరద కాల్వ కట్ట పక్కన చెట్టుకు ఎలక్ట్రికల్ వైర్‌తో ఉరేసుకున్నాడు. సోమవారం ఉదయం అటువైపు వెళ్తున్న వ్యక్తులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. బిచ్చు మృతిపై అనుమానం ఉందని కుటుంబ సభ్యులు తెలుపడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరాబాబు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : జడ్పీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి

బహుమతి ప్రదానం చేస్తున్న జడ్పీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి

నాంపల్లి, ఏప్రిల్ 30 : గ్రామీణ యువత క్రీడాల్లో రాణించాలని జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పస్నూర్ గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం ఆయన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల కోప్షన్ సభ్యుడు ఎస్కే అబ్బాస్, శ్రీలం జగన్‌మోహన్‌రెడ్డి, గెల్వాల్‌రెడ్డి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All

ప్లాటు అమ్మబడును
సాగర్ రోడ్‌లో గల రెయిన్‌బో ఫేస్–2 వెంచర్ నందు 300 చదరపు గజములు గల తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. గజం 5,500/Final, సంప్ర|| సెల్:9885650635, 6281714883.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, పక్కన జడ్పీ చైర్మన్లు బండ నరేందర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య,మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్

- **బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**
- **ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 : మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. నార్కట్‌పల్లి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్ల మాటలకు మోసపోయారని నేటికి 6 గ్యారెంటీలుఅమలు చేయకపోవడంతో ప్రభుత్వ పాలన కుంటుపడిందన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని పేర్కొన్నారు. అబద్ధాల హామీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని గుణపాఠం చెప్పాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేసి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. నేడు కరెంటు కోత, తాగేందుకు మంచినీరు లేక రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. పేదల అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కారు గుర్తుకు ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ, యాదాద్రి జడ్పీ చైర్మన్లు బండ నరేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు

బీఆర్ఎస్ చండూరు పట్టణాధ్యక్షుడిగా సతీశ్

చండూరు, ఏప్రిల్ 30: బీఆర్ఎస్ చం డూరు పట్టణాధ్యక్షుడిగా కొత్తపాటి సతీశ్‌ను నియమిస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చండూరులో మంగళవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ఈ సం దర్భంగా సతీశ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించడం పట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో పాటు పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

యువతి కడుపులో నుంచి 6.2 కిలోల కణితి తొలగింపు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 : నార్కట్‌పల్లి పరిసర ప్రాంతానికి చెందిన అనూష(23) తీవ్ర నడుము నొప్పి రావడంతో స్థానిక కా మినేని దవాఖానలో సంప్రదించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు కడుపులో 6.2 కిలోల కణితి ఉన్నట్లు గుర్తించారు. ఆమెకు శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులు కణితిని తొలగించారు. అనూష కుటుంబ సభ్యులు కామినేని వైద్య బృందానికి కృజ్ఞతలు తెలిపారు.

రాగడపలో కంటి వైద్య శిబిరం

త్రిపురారం, ఏప్రిల్ 30: మండలంలోని రాగడప గ్రామంలో మంగళవారం మిర్యాలగూడకు చెందిన శాలిని కంటి వైద్యశాల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఆసుపత్రి తరుపున ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడంతోపాటు రోగులకు కంటి అద్దాలు, మందులు అందజేస్తున్నట్లు, అవసరమైన వారికి మిర్యాలగూడ ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది బొల్లంపల్లి శిరీష, మాతంగి త్రివేణి, ఆర్.శిరీష, ధనావత్ అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- **డీఎస్ఓ వెంకటేశ్వర్లు**

కొండమల్లేపల్లి: కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు అధికారులకు ఆదేశించారు. మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ జరగాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కేంద్రాల్లో బస్తాలు, లారీల కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఆయన వెంట దేవరకొండ డీటీసీఎస్ హన్మంత్ శ్రీనివాస్‌గౌడ్, సీఈఓ పల్లా తిరుపత్‌రెడ్డి, పాపిరెడ్డి పాలొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

పరిసరాలను శుభ్రపరుస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు.

త్రిపురారం, ఏప్రిల్ 30: విద్యార్థులుసేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమాలిని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల రాజేందర్‌నగర్ విద్యార్థులు మంగళవారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో ఆమె మాట్లాడారు. మే 5న వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. శిబిరంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో మొక్కలను నాటడంతోపాటు విద్యార్థులు పరిసరాలన్ని పరిశుభ్రంగా చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మీనా, డాక్టర్ రంజిత పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

చౌటుప్పల్‌రూరల్, ఏప్రిల్ 30 : మండలంలోని పంతంగి గ్రామ పరిధిలో ఎన్‌హెచ్ 65కు దగ్గరలోని పొలంలో గుర్తు తెలియని మహిళ మంగళవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంతంగి గ్రామానికి చెందిన చీరిక సంజీవరెడ్డి వ్యవసాయ భూమిని గంగనబోయిన నర్సింహ్మ కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. మంగళవారం ఆయన పొలం వద్దకు వెళ్లగా 45 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సున్న మహిళ అపస్మారక స్థితిలో పొలం వద్ద ఉండడం గమనించి ఆమెకు మంచినీటిని అందించాడు. నీటిని తాగిన మహిళ తిరిగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. దాంతో నర్సింహ 100 నంబర్‌కు ఫోన్ చేసి విషయం తెలుపడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. అప్పటికే మహిళ మృతి చెందింది. రైతు సంజీవరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'పది' ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

- **ఉమ్మడి జిల్లాలో 99.40 శాతం మంది ఉత్తీర్ణత**
- **54 పాఠశాలల్లో వంద శాతం విద్యార్థులు**
- **96 మంది విద్యార్థులకు 10 జీపీఏ**

నల్లగొండ, ఏప్రిల్ 30: ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఉమ్మడి జిల్లాలో ఎస్సీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ గురుకులాలు మొత్తంగా 68 విద్యా సంస్థలు ఉండగా మొత్తం 5,366 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వారిలో 5,334 మంది(99.40శాతం) ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు గత పాలక ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏటా రూ.1.25లక్షల వెచ్చించి ఉచిత వసతి భోజన సౌకర్యం కల్పిస్తూ విద్యా బోధన చేయిస్తున్న విషయం తెలిసిందే. బీసీ గురుకులాల్లో 1,921 మందికి 1915 మంది(99.65) మంది, ఎస్సీ గురుకులాల్లో 1987 మందికి 1976(99.45శాతం) మంది, మైనార్టీల్లో 658 మందికి 652 (97.97శాతం) మంది, ట్రైబల్ గురుకులాల్లో 800 మందికి 791(98.87శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. గురుకులాల్లో మొత్తంగా 96 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించగా అత్యధికంగా బీసీ గురుకులాల్లో 51 మంది, ఎస్సీ గురుకులాల్లో 19 మంది, మైనార్టీలో 13, ట్రైబల్‌లో 10 పది జీపీఏ సాధించారు. ఇక జిల్లాలో 68 గురుకుల విద్యా సంస్థలకు 54 విద్యా సంస్థల్లో వంద శాతం మంది ఉత్తీర్ణత పొందారు.

ఫలితాలు ఇలా..

గురుకులాలు	సంఖ్య	హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణత అయిన విద్యార్థులు	ఉత్తీర్ణత శాతం	10 జీపీఏ సాధించిన విద్యార్థులు	100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలు
బీసీ	26	1,921	1,915	99.69	51	22
ఎస్సీ	19	1,987	1,976	99.45	19	16
మైనార్టీ	13	658	652	97.97	13	10
ట్రైబల్	10	800	791	98.87	9	6
మొత్తం	68	5,366	5,334	99.4	96	54

బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేద్దాం

- కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 30: కొంత మంది తమ స్వార్ధపూరిత స్వప్రయోజనాలు, అధికార దాహంతోనే ఇతర పార్టీలకు వెళ్తున్నారని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ రెడ్డికాలనీలోగల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ బీఆర్ఎస్ కమిటీ చాలా బలంగా ఉందని, ఎవరో కొంతమంది వెళ్తే పార్టీ బలహీన పడదని అన్నారు. నిజమైన కార్యకర్తలు బీఆర్ఎస్ జెండాను నమ్ముకొని ఉన్నారని, వారందరికీ తాను అండగా నిలబడుతునని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నేడు పట్టణంలో నిర్వహించే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లై ఓవర్ నుంచి ర్యాలీగా రైల్వే గేట్ వద్ద గల ఆటో యూనియన్ వద్ద జెండాను ఆవిష్కరించడం జరుగుతుందని, అనంతరం బస్టాండ్ వద్ద బీఆర్‌టీయూ ఆటో యూనియన్ కార్మికుల జెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. మేడే ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక విభాగం నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, నల్లమోతు సిద్ధార్థ, నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీనాయక్, ఇలియాస్, బాసాని గిరి, రఘురాంరెడ్డి, ఖాజా మోయినుద్దీన్, కరీం, మాజీద్, సాధినేని శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, వజ్రం, నంద కిశోర్, పూనాటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలి

- **ఉపాధి హామీ చీఫ్ విజిలెన్స్ అధికారి ఉష**

కట్టంగూర్‌లో కూలీలతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రత్యేకాధికారి ఉష

కట్టంగూర్/ నకిరేకల్, ఏప్రిల్ 30 : ఉపాధి హామీ కూలీలకు పని చేసే ప్రదేశాల్లో వసతులు కల్పించాలని ఉపాధి హామీ చీఫ్ విజిలెన్స్ అధికారి కె. ఉష అధికారులను ఆదేశించారు. కట్టంగూర్ పెద్ద చెరువులో పూడికతీత పనులు, నకిరేకల్ మండలం నోముల గ్రామంలో ఉపాధి హామీ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన క్షేత్ర స్థాయిలో ఏ విధంగా కల్పిస్తున్నారనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పుస్తకం కలిగి ఉన్న రైతులకు మాత్రమే చెరువులోని ఒండ్రు మట్టిని తరలించాలని, ఇతరులకు తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎండలు అధికంగా ఉండడం వల్ల కూలీలు ఉదయం 7.00 గంటలకు పని ప్రదేశంలో ఉండాలని సూచించారు. కూలీలకు ప్రథమ చికిత్స నిమిత్తం ఫస్ట్ ఎయిడ్ బాక్సులను అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అంతకు ముందు గ్రామంలోని నర్సరీని సందర్శించారు. ఆమె వెంట డీఆర్డీఓ టి.నాగిరెడ్డి, జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్, క్లస్టర్ ఏపీడీ బీఎల్ఎన్ రావు, ఎంపీడీఓలు పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఏ. చంద్రశేఖర్, ఏపీఓ కడెం రాంమోహన్, నకిరేకల్ క్లస్టర్ ఏపీడీ నర్సింహారావు, ఈసీ శ్రీధర్, క్లస్టర్ టీఏ రమణ పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు కృషిచేయాలి : డీఆర్‌డీఓ

నకిరేకల్ : సదస్సులో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

నకిరేకల్, ఏప్రిల్ 30 : ఓటింగ్ శాతం పెంచేందుకు కృషిచేయాలని డీఆర్డీఓ టి. నాగిరెడ్డి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నకిరేకల్ మండలంలోని అన్ని బూత్‌లలో అవసరమైన సౌకర్యాలు, ఓటర్ శాతం పెంచాలనే విషయంపై బీఎల్ఓ, వీఓఏ, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ నాగిరెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో గ్రామపంచాయతీ నుంచి అన్నివసతులు కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సులో తాసీల్దార్ ఎస్కే జమీరొద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, డీపీఎం మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, ఎంపీఓ ఎండీ అథర్ ఫర్వేజ్, సీడీపీఓ అశ్రా అంజుమ్, డీపీఎం మోహన్‌రెడ్డి, ఐకేపీ సీసీలు కొండ మట్టయ్య, యశోద, పద్మ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్ఓలు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

వైభవంగా సాయిమందిరం వార్షికోత్సవం

పూజలు చేస్తున్న యోగానంద సరస్వతీ స్వామిజీ

నకిరేకల్, ఏప్రిల్ 30 : నకిరేకల్ పట్టణంలోని ఐశ్వర్యసాయి మందిరం 17 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో రెండో రోజు 108 కలశాలతో అభిషేకం, లక్ష్మీ గణపతి సహిత మహాన్యసూక్తంతో హోమం నిర్వహించారు. యోగానంద సరస్వతి స్వామిజీ సాయినాథునికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రవచనాలు వినిపించారు. కార్యక్రమాల్లో ట్రస్ట్ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

పాత నేరస్తులకు కౌన్సెలింగ్

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మంగళవారం పోలీస్ స్టేషన్‌లో సీఐ ధనుంజయ్యగౌడ్ మండలంలోని వివిధ కేసుల్లో ఉన్న పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనల జరుగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐ రాంమ్మూర్తి, పాత నేరస్తులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో దేవరకొండ విద్యార్థి ప్రతిభ

దేవరకొండరూరల్, ఏప్రిల్ 30 : మండలంలోని కొండభీమనపల్లి గ్రామ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సాంఘిక సంక్షేమ కళాశాలలో, ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ప్రణీత్ కుమార్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో వెండి పతకం సాధించాడు.

ఈ నెల 28 నుంచి 30 వరకు కర్ణాటకలో జరిగిన 3వ జాతీయ స్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ సౌత్‌జోన్‌లో ఆయన ఈ ఘనత సాధించినట్లు ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజిత, కోచ్ పృథ్వీరాజ్, ఉపాధ్యాయులు విజేత ప్రణీత్‌కుమార్‌ను అభినందించారు.

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..

- **ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య**

దామరచర్ల, ఏప్రిల్ 30: వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భార్య భర్తను హత్య చేసింది. ఘటన మండలంలో జరిగింది. వాడపల్లి ఎస్ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొల్లిగుట్ట గ్రామానికి చెందిన లావూరి నాకా(50) 20 ఏండ్ల క్రితం మొదటి భార్య మృతి చెందడంతో ఆమె చెల్లెలు పుల్లిని వివాహం చేసుకున్నాడు. కొంత కాలం కాపురం సజావుగా సాగినప్పటికీ అదే తండాకు చెందిన లావూరి రమేశ్‌తో అక్రమ సంబంధం ఏర్పర్చుకుంది. విషయ నాకాకు తెలిసి పలుమార్లు హెచ్చరించినా ఆమెలో మార్పు రాలేదు. ఈ క్రమంలో వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న నాకాను హతమార్చాలని నిర్ణయించుకున్నారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఇంటిలో నిద్రిస్తున్న నాకా గొంతుకు వైరు బిగించి హత్య చేశారు. విషయం తెలుసుకున్న వాడపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పూర్తి వివరాలను సేకరించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ దవాఖానకు తరలించి మృతుడు నాకా మొదటి భార్య కుమారుడు నెహ్రూ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.